**CLASS-10　　GENERAL SCIENCE , Paper – I　　2014-15**

## Public Exam-Guess Paper-3

### Section - I　　5 x 2 = 10

### Group -A

**1.** $40^oC$ ను కెల్విన్ మానములోనికి మార్చండి.

**2.** సంజ్ఞా సాంప్రదాయంలోని నియమాలను తెల్పండి.

**3.** ఆకాశం నీలి రంగులో కనబడడానికి గల కారణాలను వివరించండి.

**4.** ఫారడే విద్యుదయస్కాంత ప్రేరణ నియమాన్ని ఒక కృత్యం ద్వారా వివరించండి.

### Group -B

**5.** ఈ క్రింది పరమాణువుల ఎలక్ట్రాన్ విన్యాసాలను వ్రాయండి.　(i) క్లోరిన్　(ii) కాపర్

**6.** ఆవర్తన పట్టికలో హైడ్రోజన్ యొక్క స్థానంపై మీ అభిప్రాయాన్ని వ్రాయండి.

**7.** లోహక్షయం నకు గాలి మరియు నీరు అవసరం అని నిరూపించడానికి ఒక ప్రయోగమును సూచించండి? దానిని ఎలా నిర్వహిస్తారో వివరించండి?

**8.** సమాజంలో కొంత మందిలో అలవాటుగా ఉన్న ఆల్కహాల్ సేవనాన్ని నీవు ఎలా ఖండిస్తావో తెల్పుము?

### Section - II　　4 x 1 = 4

**9.** భాష్పీభవనాన్ని ప్రభావితం చేయు అంశాలను పేర్కొనండి.

**10.** రవి హ్రస్వ దృష్టితో బాధపడుతున్నాడు. అతనికి ఎటువంటి కటకం వాడమని సలహా ఇస్తావు?

**11.** రెండు సమాన నిరోధాలు $5\Omega$ కలిగిన వాటిని శ్రేణి సంధానం చేసిన వాటి ఫలిత నిరోధం విలువ ఎంత?

**12.** ఈ క్రింది రసాయన సమీకరణాన్ని తుల్యం చేయండి. $C_2H_6 + O_2 \rightarrow CO_2 + H_2O$

**13.** ఒక పరమాణువు లూయిస్ చుక్కల పద్ధతిలో పటంలో చూపిన విధంగా చూపబడినది. ఆ పరమాణువు ఏమిటి? 

**14.** సల్ఫర్‌ను కలిగియున్న ఏవైనా రెండు ధాతువుల పేర్లను వ్రాయండి. (సల్ఫైడ్ ధాతువులు)

### Section - III　　4 x 4 = 16

### Group -A

**15.** మన దైనందిన జీవితంలో గోళాకార దర్పణాల పాత్రను మీరెలా అభినందిస్తారు?

**16.** కాంతి వక్రీభవనానికి సంబంధించిన క్రింది పటాలను గూర్చి వ్యాఖ్యానించండి.

A
B



**17.** 20 సెం.మీ.ల నాభ్యంతరం గల కేంద్రీకరణ కటకం ముందు 60 సెం.మీ.ల దూరంలో వస్తువు ఉంది. ప్రతిబింబం ఎక్కడ ఏర్పడుతుంది. దాని లక్షణాలు ఏమిటి?

**18.** ఎలక్ట్రిక్ మోటారు పనిచేయు విధానాన్ని చక్కని పటం సహాయంతో వివరించండి.

### Group -B

**19.** కొంత పరిమాణంలో లేత పసుపురంగు గల ఒక పదార్థాన్ని వాచ్ గ్లాసు నందు తీసికొని, దానిని కొంత సేపు ఎండలో ఉంచారు. అది బూడిద రంగు గల చూర్ణంగా మారింది.

(a) లేత పసుపు రంగులో గల పదార్థం ఏమిటి?

(b) బూడిద రంగులో ఏర్పడిన క్రొత్త పదార్థం ఏమిటి?

(c) ఇది ఏ రకమైన రసాయన చర్య?

(d) ఈ రసాయన చర్యకు రసాయన సమీకరణాన్ని వ్రాయండి.

**20.** మాయిలర్ చిత్రము ఆఫ్‌బౌ నియమాన్ని పాటిస్తుంది. - దీన్ని ఏ విధంగా వివరిస్తావు?

**21.** $N_2$ అణువు ఏర్పడే విధానాన్ని వేలన్సీబంధ సిద్ధాంతం ఆధారంగా పటమును గీచి వివరించండి.

**22.** ఆల్కేనులు, ఆల్కీనులు మరియు ఆల్కైనుల మధ్య గల భేదాలను వ్రాయండి.

### Section - IV　　1 x 5 = 5

**23.** ఓమ్ నియమాన్ని నిరూపించుటకు సంబంధించిన ప్రయోగాన్ని చూపే పటంను గీచి భాగాలను గుర్తించండి.

**24.** నీటిలో కరిగిన ఆమ్ల ద్రావణం విద్యుత్ వాహకతను కలిగి ఉంటుందని చూపే ప్రయోగ పటం గీయండి.

**NAGA MURTHY - 9441786635**
Contact at : nagamurthysir@gmail.com　Visit at : **nagamurthy.weebly.com**